సంపుటి :02 సంచిక :238 పేజీలు :06
వెల ₹5
అక్షర దర్బార్
www.aksharadarbar.com
Voice of the people

# రేపు వడ్డీలేని రుణాల పంపిణీ

- ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేయాలి
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

05



మంగళవారం 25, నవంబర్ 2025



## మత్తు పదార్థాలతో అనర్థాలు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- హసన్ పర్తిలో కొత్త ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభం

05

## రైల్వే కోచ్‌లో చోరీ

20 తులాల బంగారు ఆభరణాల అపహరణ



05




# అంతా నా ఇష్టం!

02

## మానుకోట ఫైర్ ఆఫీస్‌లో మోనార్క్

- 'ఎడాపెడా ఏం చేసినా ఆపేదెవర్రా' అనే శైలిలో వ్యవహారం
- ప్రైవేటుగా ఏజెంట్లు పెట్టుకుని దందా
- అగ్నిమాపకశాఖ వాహనాలు సొంతానికి వినియోగం
- తన వ్యవసాయక్షేత్రం పనులకు కిందిస్థాయి సిబ్బంది

మహబూబాబాద్ జిల్లా అగ్నిమాపకశాఖపై తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు రక్షణగా నిలవాల్సిన ఈ వ్యవస్థ, ఓ ఉన్నతాధికారి కనుసన్నల్లో అక్రమాల ఊబిలో కూరుకుపోయిందనే విమర్శలు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. సదరు అధికారి ఏకంగా ఒక ఏజెంట్ల వ్యవస్థను నడుపుతూ, నిబంధనలను ఉల్లంఘిస్తూ ఫైర్ సేఫ్టీ ఎన్వోసీ రెన్యూవల్స్ వంటి వాటి కోసం వసూళ్ల దందాను నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. దీనికితోడు, ఆయన ప్రభుత్వ ఆస్తులను సొంతానికి వినియోగించుకోవడంలో హద్దులు దాటినట్లు తెలుస్తోంది. ఎన్డీఆర్ఎఫ్ వాహనంతో సహా ఇతర అత్యవసర వాహనాలను వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యుల కోసం వాడుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. శాఖకు చెందిన సిబ్బందిని, డ్రైవర్లను కూడా తన వ్యక్తిగత పనులకు, సొంత వ్యవసాయ క్షేత్రంలో పనులకు వినియోగిస్తూ, మాట విననివారిని వేధింపులకు గురిచేస్తున్నారని సమాచారం.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## ఆయుధాలు వదిలేస్తాం.. గడువు ఇవ్వండి

- మావోయిస్టు పార్టీ నుంచి లేఖ
- కూంబింగ్ ఆపేయాలని విజ్ఞప్తి
- పీఎల్‌జీఏ వారోత్సవాలు నిర్వహించబోమని స్పష్టీకరణ
- పార్టీ ఎంఎంసీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట విడుదల

02



## లోకల్ ఎన్నికలపై విచారణ వాయిదా

- తెలంగాణ సీజే సెలవులో ఉండటంతో పోస్ట్‌పోన్
- రేపు విచారణకు వచ్చే అవకాశం

02





## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యం

04

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ప్రతి మహిళ మహిళా సంఘంలో చేరాలని పిలుపు
- గోరికొత్తపల్లిలో ఎమ్మెల్యేతో కలిసి మహిళలకు చీరల పంపిణీ

# లోకల్ ఎన్నికలపై విచారణ వాయిదా

- సీజే సెలవులో ఉండటంతో పోస్ట్ పోన్
- రేపు విచారణకు వచ్చే అవకాశం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ చీఫ్ జస్టిస్ అపరేశ్కుమార్ సింగ్ సోమవారం సెలవులో ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికలపై విచారణ హైకోర్టులో వాయిదా పడింది. దీనిపై మంగళవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికలు త్వరగా నిర్వహించాలని దాఖలైన పిటిషన్పై హైకోర్టు విచారణ జరపాల్సి ఉంది. స్థానిక ఎన్నికలకు సిద్ధమని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, ఎలక్షన్ సంఘం



హైకోర్టుకు తెలిపింది. హైకోర్టు ఉత్తర్వులు వెలువరిస్తే, ఆ నిర్ణయం ఆధారంగా రాష్ట్రప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది. ఇటీవల సీఎం అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలో అనూహ్యంగా హైకోర్టులో విచారణ వాయిదా పడింది.

# రిజర్వేషన్లను పునఃపరిశీలించాలి

అక్షర దర్బార్, టేకుమట్ల: గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో బీసీలకు అధిక స్థానాలు కేటాయించాలని కోరుతూ జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించినట్టు బీసీ జేఏసీ టేకుమట్ల మండల కన్వీనర్ డా. నేరెళ్ల రామకృష్ణ గౌడ్ తెలిపారు. తాజాగా విడుదల చేసిన రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 42% రిజర్వేషన్ల హామీ కూడా నెరవేరలేదన్నారు. టేకుమట్ల మండలంలో ఉన్న 198 వార్డు స్థానాల్లో కేవలం 53 స్థానాలు మాత్రమే బీసీలకు



రావడం అన్యాయమన్నారు. రిజర్వేషన్లను పునఃపరిశీలించి బీసీ స్థానాలు పెంచాలని, డిమాండ్ నెరవేరేవరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు.






# అంతా నా ఇష్టం!

- మానుకోట ఫైర్ ఆఫీస్ లో మోనార్క్
- 'ఎడాపెడా ఏం చేసినా ఆపేదెవర్రా' అనే శైలిలో వ్యవహారం
- ప్రైవేటుగా ఏజెంట్లు పెట్టుకుని దందా
- అగ్నిమాపకశాఖ వాహనాలు సొంతానికి వినియోగం
- తన వ్యవసాయక్షేత్రం పనులకు కిందిస్థాయి సిబ్బంది

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు రక్షణగా నిలవాల్సిన అగ్నిమాపక శాఖ ప్రభుత్వ నిధులకు గండికొడుతూ, అవినీతి అక్రమాల ఊబిలో కూరుకుపోతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్గా మారింది. ఆ శాఖ ఉన్నతాధికారి కనుసన్నల్లోనే అక్రమాల దందాకు తెరతీశారనే విమర్శలున్నాయి. సదరు అధికారి ఏకంగా ఒక ఏజెంట్ల వ్యవస్థను నడుపుతున్నాడని, నెల నెలా లక్షల రూపాయలు వెనుకేసుకుంటున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు. నిబంధనలను పక్కన పెట్టి, ప్రైవేటు వ్యక్తులను ఏజెంట్లుగా వాడుకుంటూ వసూళ్ల దందాను నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫైర్ సేఫ్టీ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ) పునరుద్ధరణతోపాటు ఇతర అనుమతుల కోసం వస్తున్న వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**- అత్యవసర సేవలు నిల్**

అవినీతి విమర్శలు ఎదుర్కొంటున్న సదరు అధికారి విధుల్లోనూ అలసత్వం వహిస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలను చైతన్యపరచాల్సి ఉండగా, విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఆ పని చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అత్యవసర కాల్స్ వస్తే అగ్నిమాపకశాఖ నుంచి సక్రమంగా స్పందించడం లేదనే విమర్శలున్నాయి. ఇటీవల కురవి మండలంలో వాహనం దగ్ధమవుతున్నట్లు కాల్ వచ్చినా, చిన్నగూడూరు మండలం రాంచంద్రు తండాలో పత్తి దగ్ధమవుతున్నట్లు సమాచారం వచ్చినా అగ్నిమాపకశాఖ నుంచి స్పందన లేదని, దీంతో బాధితులు ఎంతో నష్టపోయారని తెలిసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఇలాంటి పరిస్థితి దాపురించిందని, ఇప్పటికైనా వారు స్పందించి మహబూబాబాద్ జిల్లాలో అగ్నిమాపకశాఖను ప్రక్షాళన చేయాలని ప్రజానీకం కోరుతున్నారు. సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్న అంశం, వాహనాలు సొంతానికి వాడుతున్న అంశాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

## సొంతానికి వాహనాలు, సిబ్బంది వినియోగం

సదరు అధికారి నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ ఎఫ్) వాహనాన్ని పొరుగు జిల్లాలోని తన ఇంటి వద్ద ఉంచి వాడుకుంటున్నాడనే ఆరోపణలున్నాయి. అగ్నిమాపక శాఖకు సంబంధించిన అత్యవసర వాహనాన్ని కూడా వ్యక్తిగతంగా వాడుకుంటున్నాడని తెలిసింది. మరో వాహనాన్ని తన కుటుంబ సభ్యుల్లో ఒకరికి అప్పగించేశాడని, ఆ కుటుంబ సభ్యుడు ప్రస్తుతం వాహనాన్ని వినియోగిస్తున్నాడని సమాచారం. శాఖకు చెందిన డ్రైవర్లను, సిబ్బందిని కూడా వ్యక్తిగత పనులకు, తన సొంత వ్యవసాయ క్షేత్రంలో పనులకు వాడుకుంటున్నాడని, మాట వినని సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నాడని సిబ్బంది వాపోతున్నారు. గతేడాది జూలైలో ఓ సినిమా థియేటర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్వోసీ) రెన్యూవల్ చేయకపోతే చలాన్ విధిస్తామని బెదిరించడంతో యజమాని ఇబ్బంది పడ్డాడు. దీంతో సదరు అగ్నిమాపకశాఖ అధికారికి ఆన్లైన్ పేమెంట్ ద్వారా రూ.32,500 పంపించాడు. పేమెంట్కు సంబంధించిన రశీదు ఆమధ్య సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయి జిల్లాలో చర్చనీయాంశమైంది. సదరు అధికారి విధులకు కూడా సక్రమంగా హాజరు కాకుండా, వారం వారం కేవలం సంతకాలు చేసేందుకు మాత్రమే మహబూబాబాద్కు వస్తున్నాడని సొంతశాఖ సిబ్బందే చెవులు కొరుక్కుంటున్నారు.



# హోంగార్డుకు సన్మానం

అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ హోంగార్డ్స్ విభాగంలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి సోమవారం పదవీ విరమణ చేసిన హోంగార్డ్ ఐలయ్యను ఆర్మడ్ రిజర్వుడు అడిషనల్ డీసీపీ సురేష్ కుమార్ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపి నాగయ్య, ఆర్ఐ చంద్రశేఖర్ తో పాటు పదవి విరమణ చేసిన హోంగార్డ్ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# డీసీపీగా బాధ్యతలు చేపట్టిన దారా కవిత



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సెంట్రల్ జోన్ నూతన డీసీపీగా దార కవిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ పరిధిలోని అధికారులు, సిబ్బంది నూతన డీసీపీ కవితను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. డీసీపీ కవిత హైదరాబాద్ సైబర్ విభాగం పని చేస్తూ బదిలీపై సెంట్రల్ జోన్ డీసీపీగా నియమించబడ్డారు.

# ఆయుధాలు వదిలేస్తాం.. గడువు ఇవ్వండి

- మావోయిస్టు పార్టీ నుంచి లేఖ
- కూంబింగ్ ఆపేయాలని విజ్ఞప్తి
- పీఎల్ జీఏ వారోత్సవాలు నిర్వహించబోమని స్పష్టీకరణ
- ఎంఎంసీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట విడుదల

అక్షరదర్బార్, హైదరాబాద్: మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్(ఎంఎంసీ)లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లను నిలిపివేస్తే, తాము ఆయుధాలు వదిలివేసే తేదీని ప్రకటిస్తామని మావోయిస్టు పార్టీ నుంచి సోమవారం ప్రకటన విడుదలైంది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట ఆ మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక బహిరంగ లేఖ రాశారు. ప్రపంచంలో, దేశంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ, ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని తమ పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని తాము పూర్తిగా సమర్థిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ఇప్పటికే కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న కూడా సమర్థించారని గుర్తుచేశారు. పార్టీ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలివేయాలని భావిస్తున్నప్పటికీ, ఈ నిర్ణయాన్ని తమ సహచరులందరితో సమష్టిగా చర్చించి, వారికి సందేశాలు తెలియజేయడానికి కొంత సమయం పడుతుందని మావోయిస్టులు ప్రభుత్వాలను అభ్యర్థించారు. తమ పార్టీ ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు కట్టుబడి ఉన్నందున, ఈ ప్రక్రియ కోసం ఫిబ్రవరి 15 వరకు గడువు ఇవ్వాలని కోరారు.అలాగే, భద్రతా బలగాలు తమ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేస్తే, తాము కూడా పీఎల్జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోమని, తమ అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని మావోయిస్టులు లేఖలో హామీ ఇచ్చారు.

# 26న నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం

**- హాజరు కానున్న సీఎం రేవంత్, మంత్రులు**

అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఫిక్స్ అయింది. హైదరాబాద్లోని అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ ఈ నెల 26న తన ఛాంబర్లో నవీన్ యాదవ్తో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు హాజరుకానున్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా

### ఇళ్ల స్థలాల కోసం మూడో రోజు రిలే నిరాహార దీక్షలు



అక్షర దర్బార్, భూపాలపల్లి : గత ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన 37 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలంటూ జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి. దీక్షా శిబిరం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన జర్నలిస్టులు, "పట్టాలు ఇచ్చి స్థలాలు ఎందుకు ఇవ్వరూ?" అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారి సమస్యలపై అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులకు అన్యాయం చేయడం దురదృష్టకరమని ప్రజాసంఘాలు, జర్నలిస్టు సంఘాలు, ఉద్యోగ–విద్యార్థి సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. తక్షణమే 37 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ దీక్షకు సంఘీభావం తెలియజేస్తూ, సమస్యను ఎమ్మెల్యే, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ..



అక్షర దర్బార్, శాయంపేట: శాయంపేట మండలం మాందారిపేట గ్రామానికి చెందిన కుక్కల మహేష్ తండ్రి కుక్కల మొండయ్య సంవత్సరీకం సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి హాజరై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, నేరెళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.





మొట్లపల్లిలో..



టేకుమట్లలో..



నర్సక్కపల్లిలో..

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మురళీ నాయక్
- కేసముద్రంలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ
- జిల్లా వ్యాప్తంగా పంపిణీ..




అక్షర దర్బార్, కేసముద్రం : మహిళల సాధికారతే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు. సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, దస్రునాయక్, బండారు వెంకన్న, రావుల మురళి పాల్గొన్నారు.

## దుగ్గొండి మండలంలో..

అక్షర దర్బార్,దుగ్గొండి : మండంలోని బొబ్బరోని పల్లి గ్రామంలో సోమవారం ఇందిరా మహిళా శక్తి చీరలను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చుక్క రమేష్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్, గ్రామ అధ్యక్షులు చెన్నారపు రాజ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొనుకటి కమలాకర్ పెండ్లి లింగారెడ్డి ఎర్ర సాంబయ్య మొట్టె లక్ష్మణ్ గ్రామక్య సంఘం అధ్యక్షురాలు బొల్లం సావిత్రి, సీఏ కొనుకటి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## నర్సక్కపల్లిలో..

అక్షర దర్బార్ ,పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ బుర్ర దీపా–దేవేందర్ గౌడ్ పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఎంఈఓ నాగేశ్వరరావు, మహిళా సంఘం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపాలపుర్ లో..

అక్షర దర్బార్ చిట్యాల : చిట్యాల మండలం గోపాల్పూర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు, వ్యవసాయ మార్కెట్ పర్సన్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ సొసైటీ వైస్ చైర్మన్ ఏడుకొండ గణపతి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జ్యోతి రెడ్డి ఏపీఎం రాజేందర్ సిసి కోడూరు ఓంకార్ వివో లు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు రవీందర్ మాజీ సర్పంచులు తీర్థాల సుధాకర్ గ్రామ కమిటీ అధ్యక్షులు నీలం కుమారస్వామి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సదయ్య గౌడ్ గన్నారం సదానందం యూత్ కాంగ్రెస్ పనస పాల్గొన్నారు.

## మొట్లపల్లిలో..

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొట్లపల్లి గ్రామంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఏపీఎం రమాదేవి పాల్గొని మహిళలకు చీరలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ లింగాల కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి సుజాత, మాజీ పీసీఎస్ చైర్మన్ నరహరి భకి రెడ్డి, మాజీ సర్పంచ్ నరహరి పద్మ, వెంకటరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గూడూరు తిరుపతి, సీసీ బాపురావు, వివో స్వరూప, సీఏ రాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బొబ్బరోని పల్లిలో..

## టేకుమట్లలో..

అక్షర దర్బార్, టేకుమట్ల : మండలంలోని గ్రామాల్లో మహిళలకు చీరల పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎంపేడు గ్రామంలో ఆదర్శ గ్రామ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరయ్యారు. త్వరలో తెల్ల రేషన్ కార్డు కలిగి 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను అందజేస్తామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణాప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలం బల్వంతాపురం గ్రామానికి చెందిన సుశీల–ఐలయ్య దంపతుల కుమారుడు ప్రశాంత్, సిరి చందన వివాహానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షులు నెదురు రాజేందర్, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెల్పూరి రాజు, పొదిల్లా రాంచందర్, ప్రధాన కార్యదర్శులు కాథరబాజీ చిరంజీవి, కొండపాక మధు, సూత్రపు సరిత, తాళ్లపెల్లి రాము, పొగాకు విఘ్నేష్, సకినాల నరేష్, కడివేండి లింగాచారి, గోర్రై దూడాలు, ముప్పారపు జగదీష్, బుస్సరి నరేష్, బానోత్ రమేష్, పల్లకొండ శ్రీను, తిక్క పవన్, బూర్గుల మల్లారావు, బూర్గుల చిరంజీవి, కొనకటి శేఖర్, అనుముల దిలీప్, సకినాల అఖిల్, కొత్తపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ చరిత్రను అధ్యయనం చేయాలి

అక్షర దర్బార్, చిట్యాల: ప్రతీ విద్యార్థి అంబేద్కర్ చరిత్రను, భారత రాజ్యాంగాన్ని అధ్యయనం చేయాలని చిట్యాల ఎంఈవో కోడెపాక రఘుపతి అన్నారు. చిట్యాల జడ్పీహెచ్ఎస్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మూడు మండలాల స్థాయి ప్రతిభా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి దొడ్డి కిష్టయ్య పాల్గొన్నారు. ప్రతిభా పోటీల్లో వ్యాసరచన, ఉపన్యాసం, పాటల విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని ఏవైఎస్ మండల అధ్యక్షుడు జన్నే యోగేందర్ తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రఘుపతి, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, AYS నాయకులు పుల్ల ప్రతాప్, శ్రీనివాస్, సరోతం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అక్షర దర్బార్, శాయంపేట: కాట్రపల్లి, సూర్య నాయక్ తండా, గోవిందపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు మధ్యవర్తులకు అమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు సన్న వరికి క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం వేణుగోపాలరావు, పీఏసీసీఎస్ సీఈవో రాజ మోహన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### నవాబ్ పేట్, గోపాలపూర్ లో..

అక్షర దర్బార్ చిట్యాల: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు చిట్యాల మండలంలో నవాబ్‌పేట్, గోపాలపూర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఐకెపీల ద్వారా వడ్ల కొనుగోలు జరుగుతోందని, మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా చీరలు పంపిణీ చేస్తున్నట్టు గూట్ల తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య , మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి జ్యోతి రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య పాల్గొన్నారు.



# వికలాంగులకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలి

అక్షర దర్బార్, శాయంపేట: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జాతీయ అధ్యక్షుడు తుదుం రాజేందర్ డిమాండ్ చేశారు. పత్తిపాకలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రత్యేక రిజర్వేషన్లు కాకుండా కేవలం ప్రాతినిధ్యమే కోరుతున్నామని, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాల్లో ఇప్పటికే నామినేటెడ్ సభ్యులుగా అవకాశం ఇస్తున్నట్లు గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని, రాష్ట్ర మంత్రులు సైతం సానుకూలంగా ఉన్నారని తెలిపారు.



*చిన్నగూడూరు మండల కేంద్రం సమీపంలోని రామచంద్రుతండాలో బాదావత్ శంకర్ అనే రైతుకు చెందిన రూ.4 లక్షల విలువైన సుమారు 50 క్వింటాళ్ల పత్తి ప్రమాద వశాత్తూ దగ్ధమైంది.*

# శ్రీ చైతన్య పాఠశాలలో ఫిట్ ఇండియా

అక్షర దర్బార్, భూపాలపల్లి : శ్రీ చైతన్య పాఠశాలలో ఫిట్ ఇండియా కార్యక్రమం భాగంగా స్మైల్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ నాగజ్యోతి దంతాల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐస్‌క్రీములు, చాక్లెట్లు అధికంగా తినడం, సరిగా బ్రష్ చేయకపోవడం దంతాలకు హానికరమని సూచించారు. విద్యార్థులకు దంత పరీక్షలు కూడా నిర్వహించారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య,



ప్రిన్సిపల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి

అక్షర దర్బార్, నల్లబెల్లి: నల్లబెల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న హబీద్ అలీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారులు విచారణ జరిపి ఆయనపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ సంబంధిత అధికారులను కోరారు. ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లైనా ఆహ్వానితుల బోర్డుపై పాత సభ్యుల పేర్లే ఉండడం, కొత్త వివరాలు అప్‌డేట్ చేయకపోవడం కార్యాలయ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తింది. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సూపరింటెండెంట్ అలీపై చర్యలు తీసుకుని, తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యం

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- ప్రతి మహిళ మహిళా సంఘంలో చేరాలని పిలుపు
- గోరికొత్తపల్లిలో ఎమ్మెల్యేతో కలిసి మహిళలకు చీరల పంపిణీ



అక్షరదర్బార్, గోరికొత్తపల్లి: పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ పేదరికం తగ్గాలంటే మహిళల చేతిలో డబ్బు ఉండాలని, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. తెలంగాణలో అడబిడ్డలకు చీరలు సారె ఇవ్వడం అనవాయితి అని, మహిళలు సంతోషంగా ఉంటే ఇల్లు సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ధైర్యంగా, ఆర్థికంగా ఎదగాలని ఇందిరా మహిళా శక్తి అని పేరు పెట్టడం జరిగిందని అన్నారు. మన్నిక నాణ్యత కలిగిన చీరెలు పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో మహిళా సంఘాల సభ్యులు పరిశీలించి నీలి రంగులు చీరెలు ఎంపిక చేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటే మహిళలకు భరోసా అని తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాల ద్వారా వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్తు కేంద్రాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, మీసేవ కేంద్రాలు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు వంటి అంటే అనేక సంక్షేమ పథకాలను మహిళల పేరున మంజూరు చేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. మూడున్నర ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంటే ఒక మెగావాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం మహిళల పేరున మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన 6 కోట్ల వడ్డీలేని రుణాన్ని అందించనున్నట్లు తెలిపారు. కొత్తపల్లిగోరి, చిట్యాల, గణపురం, శాయంపేట మండలాల్లో మహిళల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 6 బస్సులను మహిళా సంఘాలకు ఇచ్చామని, వారికి నెలకు 70 వేల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. గణపురంలో 250 కోట్లతో మిర్చి నుండి ఆయిల్ తీసే పరిశ్రమ, అలాగే గాంధీనగర్ లో 200 కోట్లతో కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టనున్నామని వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ లక్ష్మీరాజయ్య, ఎంపీడీవో రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలు

### పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు

పరకాల, అక్షర దర్బార్: వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పరకాలలో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో విద్యార్థులతో కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన జరిగింది. బీజేపీ నేత డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. వందేమాతరం పూర్తి ఆరు చరణాలతో గానం చేయడం ప్రతి భారతీయుడి గర్వకారణమని అన్నారు. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ వందేమాతరం లోని కొన్ని చరణాలు కాంగ్రెస్ మైనార్టీల ప్రసన్నత కోసం తొలగించిందని ఆరోపించారు. వందేమాతరం యొక్క అసలు భావం తెలుసుకొని ప్రతి భారతీయుడు గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కాచం గురుప్రసాద్,ఆర్ పి జయంతి లాల్,చం




దుపట్ల రాజేందర్‌రెడ్డి, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, మేకల రాజవీరు, ప్రధాన కార్యదర్శిలు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బిజెపి జిల్లా నాయకులు కుక్కల విజయ్ కుమార్, మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, భాస్కరాచారి, దంచనాల సత్యం, పావుశెట్టి శ్రీనివాస్, కానుగుల గోపీనాథ్, ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్, ధర్నా సునీల్, దామ సతీష్,సంఘ నరేష్, మరాటి నర్సింగరావు,ఆకుల రాజేందర్, సంఘ నరేష్, దంచనాల కిరణ్, మై భారత్ ఇన్చార్జ్ వావిలాల వెంకటరమణ, కార్తీక్ పాల్గొన్నారు.

### చిట్యాలలో..

అక్షర దర్బార్, చిట్యాల: వందేమాతరం జాతీయ గేయం 150 ఏళ్ల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్మారకోత్సవాల భాగంగా చిట్యాల మండలంలో ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, వందేమాతరం దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చెక్క నరసయ్య, మోగిలి, గజనాల రవీందర్, పెంద్యాల రాజు, తీగల జగ్గయ్య, సుదగాని శ్రీనివాస్, గుండా సురేష్, గుర్రపు నాగరాజు, రావుల రాకేష్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో అనర్థాలు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- హసన్ పర్తిలో కొత్త ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభం



అక్షరదర్బార్, హసన్ పర్తి: హసన్ పర్తిలోని టీటీఎస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రోహిబిషన్, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఎక్సైజ్ స్టేషన్ సీఐ దుర్గాభవానిని కుర్చీలో కూర్చోబెట్టి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డ్రగ్స్, గంజాయి, గుడుంబా వంటివి లేకుండా నిర్మూలించాలని ఎక్సైజ్ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ హసన్ పర్తిలో ఎక్సైజ్ స్టేషన్ ఏర్పాటుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా చేసేందుకు సీఎం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, విద్యార్థులు, యువత మత్తును వదిలి మైదానాల్లోకి రావాలని, గంజాయి, మత్తుపదార్థాల వల్ల అనేక అనర్థాలు కలుగుతాయని, యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. తాను అడిషనల్ డీసీపీ, నిజామాబాద్ సీపీగా ఉన్నప్పుడు ప్రత్యేక టీమ్స్ వేసి మత్తు పదార్థాల నివారణకు కృషి చేశామని చెప్పారు. మత్తు పదార్థాల నివారణకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంను ఏర్పాటు చేసిందని, ఎక్సైజ్ అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలని అన్నారు. హసన్ పర్తి సమీపంలో అనేక కళాశాలలు ఉన్నాయని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఎక్సైజ్ అధికారులు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రగ్స్, మత్తు పదార్థాల నివారణకు కృషి చేయాలన్నారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల కోసం ఎక్సైజ్ శాఖ కీలకంగా పనిచేస్తోందని, అక్రమ మద్యం రవాణా, నకిలీ మద్యం తయారీ, గూడ్స్ స్మగ్లింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలను అరికట్టేందుకు ఈ నూతన ఎక్సైజ్ స్టేషన్ మరింత బలంగా సేవలందిస్తుందని ఎమ్మెల్యే అన్నారు.


అక్షర దర్బార్ Voice of the people

www.aksharadarbar.com

సోమవారం 24.11.2025




# కాళోజీ హెల్త్ యూనివర్సిటీలో విచారణ



- పీజీ పరీక్షా ఫలితాల అవకతవకలపై తనిఖీలు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో సోమవారం విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది విచారణ చేపట్టారు.ఈ పరిణామం రాష్ట్ర వైద్య విద్య వర్గాల్లో చర్చనీయాంశమైంది. వర్సిటీ పరిధిలో అక్టోబర్ 7 నుంచి నవంబర్ 1 వరకు నిర్వహించిన మెడికల్ పీజీ ప్రాక్టికల్ పరీక్షల ఫలితాలు నవంబర్ 4న విడుదలయ్యాయి. పరీక్షలకు మొత్తం 2123 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 1,918 మంది ఉత్తీర్ణత సాధించారు. మిగిలిన 205 మంది ఫెయిల్ అయ్యారు. తర్వాత మొత్తం 155 మంది విద్యార్థులు రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో నలుగురు విద్యార్థుల రీవాల్యుయేషన్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీంతో విజిలెన్స్ రంగ ప్రవేశం చేసి విచారణ చేపట్టింది.

# రేపు వడ్డీలేని రుణాల పంపిణీ

- ప్రతి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి మహిళలకు వడ్డీ లేని రుణాలను అందజేయాలి
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్రవ్యాప్తంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీని మంగళవారం ఏకకాలంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఇతర అధికారులతో సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో హైదరాబాద్ నుండి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యుటీ సీఎం మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రాల్లో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని ఆయన ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్‌లను ఆదేశించారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంలో జరుగుతున్న వడ్డీ లేని రుణ పంపిణీ కార్యక్రమానికి మండల సమాఖ్యలు, గ్రామ సమాఖ్యల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పెద్ద ఎత్తున పునరుద్ధరించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండు, మూడు దశల్లో వడ్డీ లేని రుణాలు ఇప్పటికే పంపిణీ చేశామని, 25, 26వ తేదీల్లో మహిళా సంఘాలకు పెద్ద ఎత్తున రుణాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అద్భుతంగా అమలు చేసినందుకు ప్రశంసలు తెలిపారు. ఇందిరమ్మ చీరల గురించి మహిళల నుండి ప్రతి మండలం నుంచి తమకు సానుకూల నివేదికలు వచ్చాయని ఆయన అన్నారు. ఆకర్షణీయమైన డిజైన్లతో కూడిన అధిక నాణ్యత గల చీరలు లభించడం పట్ల మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు.

సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల అకౌంట్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 304 కోట్లను ఈరోజే జమ చేసిందన్నారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అడిగిన వివరాలకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హనుమకొండ జిల్లాకు సంబంధించి 2బీహెచ్ కే, ఇందిరమ్మ ఇండ్ల వివరాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలియజేశారు. జిల్లాలోని న్యూశాయంపేట, కమలాపూర్ లలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులతో మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా ఆదేశించారు.

# రైల్వే కోచ్ లో చోరీ

- 20 తులాల బంగారు ఆభరణాల అపహరణ

అక్షరదర్బార్, కాజీపేట: వేగంగా వెళ్తున్న రైలులో భారీ చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ప్రయాణికులకు చెందిన 20 తులాల బంగారాన్ని అపహరించి ఉడాయించారు.ఈ ఘటన కాజీపేట రైల్వేస్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం వెలుగు చూసింది. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ పట్నానికి చెందిన ఓ దంపతుల జంట ఆదివారం రాత్రి మహబూబ్‌నగర్ వెళ్తున్న ఓ ఎక్స్‌ప్రెస్ ఎక్కారు. రైలు బోగి నంబర్ ఏ2 కోచ్‌లో వీరు నిద్రిస్తున్నారు. ఈక్రమంలో గుర్తుతెలియని దుండగులు కోచ్‌లోకి ప్రవేశించి బ్యాగులో ఉన్న సుమారు 20 తులాల బంగారు ఆభరణాలను అపహరించి ఉడాయించారు. ఉదయం లేచి చూసేసరికి బంగారం కనిపించకపోవడంతో బాధితులు కాజీపేటలో జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.



# చీరల నాణ్యతపై మహిళలు హర్షం

## శాయంపేటలో చీరల పంపిణీ

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా చీరల నాణ్యతపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో బతుకమ్మ చీరల నాణ్యతపై విమర్శలు వచ్చినందున, కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ పథకాన్ని ప్రారంభించింది.మహిళా మంత్రులు చీరల నాణ్యతను పరిశీలించారని, నాణ్యమైన చీరలు అందించారని మహిళలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన మన చేనేత చీరలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.చీరల నాణ్యత బాగుందని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ఇనగాలకు విషెష్ తెలిపిన సోదా

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నియమితులైన సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, కమిటీ సభ్యులు బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, బొచ్చు జెమిని పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో డీసీపీ తనిఖీ

అక్షర దర్బార్ శాయంపేట : ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పరకాల ఎసిపి, సి. సతీష్ బాబుతో కలిసి శాయంపేట పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వార్షిక తనిఖీ నిర్వహించారు.ఇందులో భాగంగా డిసిపి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి మొక్క నాటినారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ చెక్ చేసిన అనంతరం అధికారులకు తగు సూచనలు చేసినారు.ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు సిఐ పి. రంజిత్ రావ్, ఎస్సై జె. పరమేశ్వర్ పాల్గొన్నారు.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915